RNI-TELTEL/2017/72695

14 జూలై 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :129

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్వల్ బుయాన్ కు శుభాకాంక్షలు తెలిపిన నాంపల్లి క్రిమినల్ కోర్ట్ న్యాయవాదులు....

నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ 2021-2022 కమిటీ....



హైదరాబాద్, జులై 13, (శుభ తెలంగాణ)తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్వల్ బుయాన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎలివేషన్ అయిన సందర్భంగా ఉజ్వల్ బుయాన్ కు నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ 2021-2022కమిటీ ప్రధాన కార్యదర్శి జూలకంటి వేణుగోపాల్,సంయుక్త కార్యదర్శి జక్కుల లక్ష్మణ్,సభ్యుడు పులిపాక శ్రీకాంత్ తెలంగాణ హైకోర్టులో కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఉజ్వల్ బుయాన్ 2021-2022 సంవత్సరంలో హైదరాబాద్ జిల్లా ఫోర్ట్ పోలియో జడ్జి గా ఉన్నప్పుడు సీబీఐ భవన సముదాయంలో బార్ అసోసియేషన్ అలాట్ చేసి,ప్రారబించినందుకు మరియు మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ వెబ్ సైట్ ప్రారంబిచినందుకు నాంపల్లి కోర్టు న్యాయవాదుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత విద్యుత్ పేరుతో
# దోచుకుంటున్నారు

నా మాటలను ఎడిట్ చేసి కేటీఆర్ అతితెలివి ప్రదర్శించారు: రేవంత్ రెడ్డి

- బషీర్ బాగ్ కాల్పులకు కేసీఆరే కారణమన్న రేవంత్
- ఉచిత విద్యుత్ పై చర్చకు సిద్ధమని సవాల్
- కిరణ్ కుమార్ రెడ్డి ప్రెస్ మీట్ తర్వాత విద్యుత్ కోసం టీ కాంగ్రెస్ పోరాటం చేసిందన్న రేవంత్



హైదరాబాద్(శుభ తెలంగాణ): అమెరికాలో తానా సభల్లో ఉచిత విద్యుత్ విషయంలో తాను చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ వక్రీకరించిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్ అతితెలివితో తన మాటలను ఎడిట్ చేశారని, కేవలం తమకు కావాల్సిన బిట్ మాత్రమే కట్ చేసి ట్రోల్ చేయించారని ఫైర్ అయ్యారు. తాను ఉచిత విద్యుత్‌కి వ్యతిరేకంగా మాట్లాడానని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఖండించారు. తానూ రైతు కుటుంబం నుంచి వచ్చినవాడినేనని.. అన్నదాతల కష్టాలు, నష్టాలు తనకు తెలుసని పేర్కొన్నారు. తాను కేటీఆర్‌లాగా అమెరికాలో బాత్రూంలో కడగలేదని, దమ్ముంటే తనతో కలిసి కేటీఆర్ దుక్కి దున్నాలని సవాల్ విసిరారు. రైతులకు ఉచిత విద్యుత్ పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ దోపిడీకి పాల్పడుతున్నారని రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం రూ.16 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేసీఆర్ ప్రభుత్వం చెప్తోందని.. వాస్తవంగా చిన్న, సన్నకారు రైతులకు 8 గంటలు మాత్రమే కరెంట్ ఇస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతల భూములున్న

వివరాలు 2లో..

## ప్యారిస్‌లో అడుగు పెట్టిన ప్రధాని మోదీ


- భారత ప్రధానికి ఫ్రాన్స్‌లో ఘన స్వాగతం
- రేపు బాస్టిల్ డే వేడుకలో పాల్గొని గౌరవ వందనం స్వీకరించనున్న మోదీ
- ప్యారిస్ లో అడుగు పెట్టానంటూ మోదీ ట్వీట్



హైదరాబాద్(శుభ తెలంగాణ): రెండు రోజుల ఫ్రాన్స్ పర్యటన కోసం ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ప్యారిస్ చేరుకున్నారు. విమానాశ్రయంలో మోదీకి

వివరాలు 2లో..

## వీలైనంత త్వరలోనే భారత్‌కు 'టెస్లా' కార్లు



- మన దేశంలో కార్ల ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్న టెస్లా
- భారత ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్న కంపెనీ
- ఇక్కడ తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేయాలని ప్రణాళిక
- ఈవీల ప్రారంభ ధర రూ.20 లక్షలుగా ఉండే అవకాశం

వివరాలు 2లో..

## ప్రాజెక్టుల విషయంలో కేంద్రం వైఖరిపై కేటీఆర్ ఆగ్రహం

- పాలమూరుకు పర్యావరణ అనుమతులు పక్కన పెట్టారని ఆగ్రహం
- నదీ జలాల నుండి ప్రాజెక్టుల వరకు అన్నింటా అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపణ
- కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని డిమాండ్



వివరాలు 2లో..

## ఢిల్లీవాసులారా
# మేల్కోండి

- కేజ్రీవాల్ ప్రభుత్వంపై గౌతమ్ గంభీర్ విమర్శలు
- యమునా నది నీటి మట్టం పెరగడంతో నీట మునిగిన ఢిల్లీ వీధులు
- ఉచితం అనుకుంటే మూల్యం చెల్లించుకుంటారని సూచన



హైదరాబాద్(శుభ తెలంగాణ): యమునా నది నీటి మట్టం అనూహ్యంగా పెరగడంతో ఢిల్లీలోని చాలా ప్రాంతాలు నీట మునిగాయి. ఈ నేప థ్యంలో బీజేపీ ఎంపీ, మాజీ క్రికెటర్ గౌతమ్

వివరాలు 2లో..

## తెలంగాణలో చూచిరాతలు, కుంభకోణాలను ప్రతి రోజు చూస్తున్నాం



- తెలంగాణ విద్యా విధానంపై తీవ్ర విమర్శలు గుప్పించిన బొత్స
- ట్రిపుల్ ఐటీ ప్రవేశాలను ప్రకటించిన సందర్భంగా బొత్స విమర్శలు
- ఉపాధ్యాయుల బదిలీలను కూడా సక్రమంగా చేసుకోలేని దుస్థితిలో తెలంగాణ ఉందని ఎద్దేవా

వివరాలు 2లో..

## మీరా మా గురించి మాట్లాడేది?

బొత్సపై తెలంగాణ మంత్రుల ఫైర్


- తెలంగాణ విద్యా వ్యవస్థపై బొత్స వివాదాస్పద వ్యాఖ్యలు
- తీవ్రంగా స్పందించిన తెలంగాణ మంత్రులు
- నీ దగ్గర విద్యా వ్యవస్థ ఉందా? అంటూ గంగుల ప్రశ్న
- ఉమ్మడి ఏపీలో బొత్స ఎన్నో కుంభకోణాలు చేశారన్న శ్రీనివాస్ గౌడ్
- ముందు ఏపీ ప్రజల గురించి ఆలోచించాలన్న తలసాని



వివరాలు 2లో..

## మహోగ్ర యమున.. ఎర్రకోటను తాకిన వరద!

- ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తున్న యమునా నది
- ఢిల్లీలో 45 ఏళ్లలో ఎన్నడూ ఎరుగని వరదలు
- ఎర్రకోట చుట్టూ నీళ్లతో నిండిపోయిన రోడ్లు



వివరాలు 2లో..

## పేద దేశాల ఎదుగుదలకు
# భారత్ వేదిక లాంటిది

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

ఇండియా లేకుంటే యూఎన్ఎస్సీ పరిపూర్ణం కాదని వ్యాఖ్య

ఫ్రాన్స్‌కు వెళ్లేముందు ఫ్రెంచ్ పత్రికకు ప్రత్యేక ఇంటర్వ్యూ



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ కు శాశ్వత సభ్యత్వం కల్పించాలంటూ పలు వేదికల నుంచి ప్రధాని నరేంద్ర మోదీ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఫ్రాన్స్ పర్యటనకు వెళ్లే ముందు మరోసారి ఈ విషయాన్ని ఆయన ప్రస్తావించారు. పేద దేశాల ఎదుగుదలకు భారత్ వేదిక లాంటిదని మోదీ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లేకుండా.. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ) పరిపూర్ణం కాదని చెప్పారు. ఫ్రాన్స్‌కు బయల్దేరే ముందు ఫ్రెంచ్ డెయిలీ 'లెస్ ఎకోస్'తో గురువారం ప్రధాని ప్రత్యేకంగా ముచ్చటించారు. "అత్యధిక జనాభా, అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన

వివరాలు 2లో..

## తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నారనేది పచ్చి అబద్ధం

- రాష్ట్రంలో 11 గంటలకు మించి రైతులకు కరెంట్ ఇవ్వడం లేదన్న వెంకట్‌రెడ్డి
- ఇస్తున్నట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్
- విద్యుత్ రంగాన్ని సర్వ నాశనం చేశారని మండిపాటు



వివరాలు 2లో..

## బీఆర్ఎస్ పార్టీలోనే
# దొంగలు

వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): బీఆర్ఎస్ పార్టీలోనే దొంగలు ఉన్నారని ఆ పార్టీ నేత, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో తనను పక్కన

వివరాలు 2లో..

- పార్టీలో తనను పక్కన పెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం
- తనకు పదవిపై ఎలాంటి వ్యామోహం లేదని వెల్లడి
- అభిమానం ఫ్లెక్సీల్లో కాదని... ప్రజల గుండెల్లో ఉండాలన్నారు

# ఉచిత విద్యుత్ పేరుతో దోచుకుంటున్నారు

- మొదటి పేజి తరువాయి

ప్రాంతాల్లో మాత్రం 10 నుంచి 12 గంటల ఉచిత విద్యుత్ సరఫరా జరుగుతోందని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా కూడా 12 గంటలకు మించి ఉచిత విద్యుత్ సరఫరా కానప్పుడు.. రూ.16 వేల కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు. ఉచిత విద్యుత్ పేరుతో సీఎం కేసీఆర్ ఆ బడ్జెట్ కింద కేటాయించిన నిధుల్లో నుంచి సగం డబ్బు.. అంటే ఏడాదికి రూ.8 వేల కోట్లు దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ పథకం ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. 2004లో 7 గంటల ఉచిత విద్యుత్ ఫైల్‌పై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంతకం చేశారని, ఆ తర్వాత 2009లో 7 గంటల ఉచిత విద్యుత్‌ను 9 గంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిందని రేవంత్ రెడ్డి తెలిపారు. కేవలం ఉచిత విద్యుతే కాదు.. రైతులకు సబ్సిడీ మీద ఎరువులు, ఇతర పనిముట్లు కూడా అందజేశామని అన్నారు. రైతులకు రుణ విముక్తి చేసింది కూడా కాంగ్రెస్ పార్టీనేనని చెప్పారు. ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ పార్టీ తరపున ఎలాంటి చర్చకైనా తాను సిద్ధంగా ఉన్నానని ఛాలెంజ్ చేశారు. ఉచిత విద్యుత్ పేరుతో రాష్ట్రంలో కొలువు తీరిన కేసీఆర్ సర్కార్.. వందల కోట్లు అప్పులు తీసుకొచ్చిందని, దీనివల్ల ప్రజలపై అదనపు భారం పడిందని పేర్కొన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే.. రైతులకు ఉచిత విద్యుత్ తప్పకుండా ఇస్తామని, ఇందులో ఎలాంటి అనుమానం అక్కర్లేదని ప్రకటించారు.

అనాటి బషీర్ బాగ్ కాల్పులకు సీఎం కేసీఆరే కారణమని రేవంత్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. బషీర్ బాగ్‌లో రైతులను కాల్చి చంపిందే కేసీఆర్ అని, ఈ ఘటనలో కేసీఆర్ టీడీపీలో భాగస్వామిగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రజలకు నష్టాలను, కష్టాలను కలిగించే కేసీఆర్‌ను చెత్త బుట్టలో పడేస్తామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని.. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరు మీద కూడా దోపిడి చేశారని ఆరోపణలు గుప్పించారు. దళితబంధుపై కమిషన్ తీసుకున్నారని, అన్ని పథకాలతో ప్రజలను దోపిడి చేసిన కేసీఆర్‌ను రాష్ట్రంలో రద్దు చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నారనేది పచ్చి అబద్ధం

**హైదరాబాద్ :**తెలంగాణ మంత్రి కేటీఆర్‌కు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఓపెన్ చాలెంజ్ విసిరారు. రాష్ట్రంలో 11 గంటలకు మించి రైతులకు ఉచిత కరెంట్ ఇస్తున్నట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. 24 గంటల ఉచిత కరెంటు అనేది పచ్చి అబద్ధమని మండిపడ్డారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మండలం బండ సోమారం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్‌ను వెంకట్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. బండ సోమారం సబ్ స్టేషన్ బుక్‌లో అన్ని వివరాలు ఉన్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్లు పని లేక ధర్నాలు చేశారని మండిపడ్డారు. "పది లేదా పదకొండు గంటలకు మించి రైతులకు కరెంట్ ఇవ్వడం లేదు. మధ్యలో కూడా పవర్ కట్ అవుతోంది. 24 గంటలు కరెంట్ అంటున్న కేటీఆర్ ను బండ సోమారం సబ్ స్టేషన్ నుంచే ప్రశ్నిస్తున్నా" అని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని సర్వ నాశనం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి 11 గంటల కంటే ఎక్కువగా విద్యుత్ ఇస్తే రాజీనామాకు సిద్ధమని చెప్పారు.

# మహోగ్ర యమున.. ఎర్రకోటను తాకిన వరద!

యమునా నది ప్రమాదకర స్థాయిని మించి మహోగ్రంగా ప్రవహిస్తోంది. ఢిల్లీని ముంచెత్తుతోంది. 45 ఏళ్లలో ఎన్నడూ ఎరుగని వరదలకు దేశ రాజధాని వీధులు నదిలా మారాయి. లోతట్టు ప్రాంతాలే కాదు.. ప్రధాన రోడ్లు, ఇళ్లు నీటిలో చిక్కుకున్నాయి. ఢిల్లీలోని చారిత్రక కట్టడం 'ఎర్రకోట'ను కూడా వరద నీళ్లు తాకాయి. యమునా ఘాట్ నుంచి ఎర్రకోటకు రెండు కిలోమీటర్ల దూరం ఉంటుంది. అయినప్పటికీ అంత దూరం వరద నీళ్లు వచ్చాయంటే.. పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎర్రకోట చుట్టూ ఉన్న రోడ్లన్నీ నీళ్లతో నిండిపోయాయి. ఇంత దూరం వస్తాయని ఊహించని స్థానికులు.. ఇప్పుడు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. ఎర్రకోట చుట్టూ ఉండే వ్యాపారులు దుకాణాలు మూసివేసి వెళ్లిపోతున్నారు. ఎర్రకోట దాకా వచ్చిన వరద.. ఇంకెంత దూరం పోతుందనేది ఆందోళనకరంగా మారింది. ఎర్రకోట వరకు యమునా నది నీళ్లు రావటం 45 ఏళ్లలో ఇదే తొలిసారి. యమునా నది ఈ స్థాయిలో ప్రవహించటం కూడా ఇదే మొదటిసారి. హిమాచల్ ప్రదేశ్, హర్యానా నుంచి నదిలోకి వరద పోటెత్తటంతో ఈ పరిస్థితి వచ్చిందని ఢిల్లీ ప్రభుత్వం చెబుతోంది. ఇప్పటికే లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. ఈ ఉదయం ఏడు గంటలకు హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజీలో యమున నది 208.46 మీటర్ల స్థాయికి చేరుకుంది.

ప్రమాద స్థాయికి మూడు మీటర్ల పైన ప్రవహిస్తోంది. దీంతో ఢిల్లీ లోతట్టు ప్రాంతాల్లో అయితే ఆరు, ఏడుగుల వరకు నీళ్లు వచ్చాయి. పలు ప్రాంతాల్లో మంచినీటి సరఫరాకు బ్రేక్ పడింది.కరెంట్ నిలిపివేశారు.

## ప్రాజెక్టుల విషయంలో కేంద్రం వైఖరిపై కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రాజెక్టుల విషయంలో కేంద్ర వైఖరిపై తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు-రంగారెడ్డి రెండో దశ పర్యావరణ అనుమతుల కోసం గురువారం కేంద్రానికి లేఖ రాశారు. పర్యావరణ అనుమతులు ఇవ్వకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ సందర్భంగా లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తొమ్మిదేళ్లయినా ప్రాజెక్టులపై కేంద్రం వివక్ష కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. పాలమూరుకు పర్యావరణ అనుమతులను పక్కన పెట్టారని మండిపడ్డారు. నదీ జలాల వినియోగం నుండి ప్రాజెక్టుల నిర్మాణం దాకా అన్నింటా కేంద్రం అడ్డంకులు సృష్టిస్తోందని ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఆటంకాలు సృష్టిస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే శక్తులపై తప్పకుండా పోరాటం చేస్తామన్నారు.అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లయినా కీలక ప్రాజెక్టులపై, కృష్ణా జలాల్లో వాటా తేల్చడంపై తాత్సారం చేస్తోందని విమర్శించారు. తెలంగాణ విషయంలో కేంద్ర సహాయ నిరాకరణ ఉన్నప్పటికీ తాము ముందుకు సాగుతున్నామన్నారు. తెలంగాణ పట్ల తమ సంకల్పాన్ని, నిబద్ధతను అడ్డుకోలేరన్నారు. తెలంగాణ కోసం తాము రాజీలేకుండా పోరాటం చేస్తామన్నారు. కేంద్రంలోని బీజేపీ ఆదినుండి తెలంగాణపై వివక్ష చూపిస్తోందన్నారు. ప్రాజెక్టులపై అంతులేని వివక్ష చూపిస్తోందని అన్నారు.తాగు, సాగునీరు ప్రాజెక్టులకు సహకరించదని, అలాగే తాము కట్టుకుంటామంటే అనుమతులు ఇవ్వరని ఆరోపించారు. అడుగడుగునా కొర్రీలు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు-రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ సస్యశ్యామలం కావడం కేంద్రానికి ఇష్టం లేదన్నారు. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో న్యాయం చేస్తోందని, కానీ తెలంగాణకు మాత్రం అంతా అన్యాయమే అన్నారు. తెలంగాణ ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు.

### బీఆర్ఎస్ పార్టీలోనే దొంగలు

- మొదటి పేజి తరువాయి

పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. తాను నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, తనకు పదవిపై ఎలాంటి వ్యామోహం లేదన్నారు. అభిమానం ప్రజల గుండెల్లో ఉండాలని, ఫ్లెక్సీలలో కాదని చురకలు అంటించారు. భూములు కబ్జా చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోను వదిలేది లేదన్నారు. నియోజకవర్గ ప్రజలు మళ్లీ తననే ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు.

## హిమాన్షును చూసి కేసీఆర్, కేటీఆర్ నేర్చుకోవాలి.. 45 రోజులే డెడ్ లైన్..లేదంటే..



తెలంగాణ ప్రభుత్వంపై నిరుద్యోగులు కదం తొక్కారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణా నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో లక్డికాపుల్ లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. నిరుద్యోగులకు మద్దతుగా రాజ్య సభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆందోళనకు దిగారు. రోడ్డుపై భైఠాయించి నిరసన తెలిపారు.

**భర్తీ చేయాలి లేదంటే..**

రాష్ట్రంలో వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. 45 రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ ను విడుదల చేసి పోస్టులను భర్తీ చేయాలని...లేనిపక్షంలో రాష్ట్రంలో ఎమ్మెల్యేలను , మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో టీచర్లు లేకపోవడం కారణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. టీచర్ల ఖాళీలను భర్తీ చేయకపోవడం వల్ల రాష్ట్రంలో నిరుద్యోగులు పెరిగిపోతున్నారని చెప్పారు. టీచర్లు లేరనే కారణంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించడం లేదన్నారు. పిల్లలు రావడం లేదనే సాకుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోందని ఆరోపించారు.

**హిమాన్షును చూసి నేర్చుకోండి..**

హిమాన్షును చూసి తాత కేసీఆర్ , తండ్రి కేటీఆర్ నేర్చుకోవాలని ఆర్ కృష్ణయ్య సూచించారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముఖ్యమంత్రి మనవడు హిమాన్షు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. కనీసం అతన్ని చూసైనా కేసీఆర్, కేటీఆర్ లు నేర్చుకోవాలన్నారు. రాష్ట్రంలో అలాంటి దుస్థితిలో చాలా పాఠశాలలు ఉన్నాయని..వాటన్నింటిని ప్రభుత్వం బాగు చేయాలని డిమాండ్ చేశారు.

# రాజేంద్రనగర్‌లో 12 ఏళ్ల బాలుడి అదృశ్యం.. కిడ్నాప్‌గా అనుమానం

### చిట్టీడబ్బులు ఇచ్చేందుకు వెళ్లి తిరిగిరాని బాలుడు

### రాత్రంతా గాలించినా ఫలితం శూన్యం

### కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు



హైదరాబాద్ శివారులోని రాజేంద్రనగర్‌లో 12 ఏళ్ల బాలుడి అదృశ్యం కలకలం రేపుతోంది. రాత్రి నుంచి గాలిస్తున్నా ఎక్కడా ఆచూకీ లేకపోవడంతో కిడ్నాప్ అయి ఉంటాడని భావిస్తున్నారు. సాయిచరణ్ అనే బాలుడు గత రాత్రి చిట్టీ డబ్బులు ఇచ్చేందుకు బయటకు వెళ్లాడు. అలా వెళ్లిన చరణ్ రాత్రి పొద్దుపోయినా రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినా ఫలితం లేకుండా పోయింది.

దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాతంత్రా బాలుడి కోసం గాలించారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. సాయిచరణ్ బాలుడు కావడంతో కిడ్నాప్ కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

## తెలంగాణలో చూచిరాతలు, కుంభకోణాలను ప్రతి రోజు చూస్తున్నాం

తెలంగాణ రాష్ట్ర విద్యా విధానంపై ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణలో చూచిరాతలు, కుంభకోణాలను ప్రతి రోజు చూస్తూనే ఉన్నామని అన్నారు. విజయవాడలో ఈరోజు ట్రిపుల్ ఐటీ ప్రవేశాలను బొత్స ప్రకటించారు. ఈ నెల 20 నుంచి 25 వరకు ట్రిపుల్ ఐటీ ప్రవేశాలకు కౌన్సెలింగ్ జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యా విధానంపై ఆయన మాట్లాడుతూ... ఏపీ విద్యా విధానాన్ని తెలంగాణతో పోల్చి చూడాల్సిన అవసరం కూడా లేదని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలను కూడా సక్రమంగా చేసుకోలేని దుస్థితిలో తెలంగాణ ఉందని విమర్శించారు. మన విద్యా విధానం మనదని, మన ఆలోచనలు మనవని చెప్పారు. వాలంటీర్లపై పవన్ చేసిన ఆరోపణల గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా... పొద్దున్నే పవన్ గురించి మాట్లాడుకోవడం ఎందుకని అన్నారు. పవన్ వ్యాఖ్యలను పట్టించుకోకుండా ఉంటేనే మంచిదని చెప్పారు. వాలంటీర్ వ్యవస్థ ఎలా పుట్టిందనే విషయాన్ని తొలుత పవన్ తెలుసుకోవాలని సూచించారు. దుర్బుద్ధితోనే వాలంటీర్ వ్యవస్థపై ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

## పేద దేశాల ఎదుగుదలకు భారత్ వేదిక లాంటిది

- మొదటి పేజి తరువాయి

భారత్.. ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశం కానప్పుడు ఆ మండలి ప్రపంచం కోసం ఎలా మాట్లాడగలదు? ఐరాస భద్రతా మండలిలో ఎలాంటి మార్పులు జరగాలి? ఇందుకోసం తాము ఎలాంటి పాత్ర పోషించాలి? అన్నదానిపై భారత్ సహా చాలా దేశాలు స్పష్టంగా ఉన్నాయి" అని ఆయన తెలిపారు. యోగా అనేది ఇప్పుడు నిత్య జీవితంలో భాగమైందని ప్రధాని అన్నారు. "మా సంప్రదాయ ఔషధమైన ఆయుర్వేదాన్ని ప్రపంచమంతా ఆమోదిస్తోంది. మా నిపుణులు ఎన్నడూ యుద్ధం, అణచివేత వంటి వాటికి పాల్పడలేదు. యోగా, ఆయుర్వేదం, ఆధ్యాత్మికత, శాస్త్రం, గణితం వంటి ప్రజా ఉపయోగకర అంశాలపైనే దృష్టి సారించారు" అని చెప్పారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపైనా ప్రధాని స్పందించారు. ఉద్రిక్తతలకు ముగింపు పలకడం కోసం చేసే అన్ని ప్రయత్నాలకు మద్దతిచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే పుతిన్, జెలెన్స్కీకి చాలా సార్లు చెప్పినట్లు వెల్లడించారు. ఇది యుద్ధాల యుగం కాదని మరోసారి చెప్పారు. దౌత్యపరమైన చర్యలతో సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఇరు దేశాలను కోరుతున్నామని మోదీ చెప్పారు.

### మీరా మా గురించి మాట్లాడేది?

తెలంగాణ విద్యా వ్యవస్థలో చూచిరాతలు, కుంభకోణాలు రోజూ చూస్తున్నామంటూ ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బొత్సపై తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. నువ్వా మాకు చెప్పేదంటూ కౌంటర్ ఇస్తున్నారు. "బొత్స సత్యనారాయణ, ముందు నువ్వు తెలుసుకో.. నీ దగ్గర ఉన్న గురుకులాలు ఎన్ని.. మా దగ్గర ఎన్ని ఉన్నాయో చూడు. నీ తలకాయ ఎక్కడ పెట్టుకుంటావు.. నీ దగ్గర విద్యా వ్యవస్థ ఉందా.. నువ్వా మా విద్యార్థుల గురించి మాట్లాడేది" అని మంత్రి గంగుల కమలాకర్ నిప్పులుచెరిగారు. తెలంగాణపై ఇంకా కుట్రలేనా అంటూ విరుచుకుపడ్డారు. తాము ఏపీ జోలికి వెళ్లలేదని.. కానీ వాళ్లు మాట్లాడుతున్నందుకు తాము ఏం చేశామనేది చెప్పుకొవాల్సి వస్తోందని గంగుల అన్నారు. మరో మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాజధాని ఎక్కడంటే చెప్పుకోలేని పరిస్థితిలో ఏపీ ఉందని ఎద్దేవా చేశారు. వారికి తెలంగాణ గురించి మాట్లాడే హక్కు లేదని మండిపడ్డారు. "బొత్స ఎవరు? వోక్స్‌వాగన్ కార్లను చూస్తే గుర్తొచ్చేది ఆయనే కదా. ఉమ్మడి ఏపీలో ఆయన ఎన్నో కుంభకోణాలు చేశారు" అని ఆరోపించారు. గతంలో ఏపీపీఎస్సీలో స్కామ్‌లు జరిగాయని ఆరోపించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ముందు ఏపీ ప్రజల బాగోగులు చూసుకోవాలని బొత్సకు హితవు పలికారు. ఆ తర్వాత తెలంగాణ గురించి ఆలోచించాలని అన్నారు.

## ఢిల్లీవాసులారా మేల్కొండి

- మొదటి పేజి తరువాయి

గంభీర్.... అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇదే సమయంలో ఢిల్లీ ప్రజలు మేల్కొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మాజీ క్రికెటర్ ట్వీట్ చేశారు. ఢిల్లీ నగరం మురికి కాలువలా మారిందని, ప్రజలు తమకు ఏదీ ఉచితంగా రాదని గుర్తించాలని, అభివృద్ధిని పక్కన పెట్టి అన్నీ ఉచితమని వెళ్తే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయని చెప్పారు. 'ఢిల్లీవాసులారా మేల్కొండి. ఢిల్లీ అధ్వానంగా తయారయింది. ఏదీ ఉచితం కాదు. అలా అనుకుంటే ఇలా మూల్యం చెల్లించాల్సి వస్తుంది' అని ఈస్ట్ ఢిల్లీ ఎంపీ ట్వీట్ చేశారు. ప్రజలకు ఉచితాలు అంటూ చెబుతున్న ఆమ్ ఆద్మీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో వరదల పరిస్థితికి కేజ్రీవాల్ ప్రభుత్వం కారణమని బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. నిర్వహణ లోపం, సన్నాహక లోపాలను ఎత్తిచూపిస్తున్నారు. యమునా నీటి మట్టం ఎన్నడూ లేనంతగా పెరిగిందని, ప్రజల ప్రాణాలను రక్షించడమే ప్రాధాన్యత అని ప్రభుత్వం చెబుతోంది. వరదల ధాటికి ముఖ్యమంత్రి నివాసం, ఢిల్లీ అసెంబ్లీ సమీపంలోని వీఐపీ జోన్ సహా పలు ప్రాంతాలు నీట మునిగాయి.

గత రెండు రోజులుగా ఉత్తరాదిన భారీ వర్షాలు కురవడంతో హర్యానా బ్యారేజీ నుండి నీటిని విడుదల చేశారు. ఈ నీటి విడుదల సామర్థ్యాన్ని తగ్గించడంలో కేజ్రీవాల్ కేంద్రం జోక్యాన్ని కోరారు. అయితే బ్యారేజీకి భారీ వరద నీరు నేపథ్యంలో అదనపు నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని చెబుతున్నారు.

## ప్యారిస్‌లో అడుగు పెట్టిన ప్రధాని మోదీ

- మొదటి పేజి తరువాయి

ఫ్రాన్స్ ప్రధాని ఎలిసబెత్ బోర్న్ స్వాగతం పలికారు. ప్యారిస్ లోని ప్రవాస భారతీయులు మోదీకి త్రివర్ణ పతాకాలతో స్వాగతం పలికారు. మోదీ రేపు బాస్టిల్ డే వేడుకలో పాల్గొని, గౌరవ వందనం స్వీకరించనున్నారు. ఆ తర్వాత ప్యారిస్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రోన్ తో భేటీ కానున్నారు. ఫ్రాన్స్ ప్రధానితో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. రక్షణ ఒప్పందాలపై చర్చించనున్నారు.

'ప్యారిస్ లో అడుగుపెట్టాను. ఈ పర్యటన ద్వారా భారత్-ఫ్రాన్స్ సహకారాన్ని పెంపొందించుకోవాలని ఎదురు చూస్తున్నాను. ఈ రోజు నా కార్యక్రమాలలో భాగంగా భారతీయులతోను భేటీ అవుతున్నాను' అని ప్యారిస్ లో దిగిన అనంతరం మోదీ ట్వీట్ చేశారు.

### వీలైనంత త్వరలోనే భారత్‌కు 'టెస్లా' కార్లు

టెస్లా.. ఎలక్ట్రానిక్ కార్ల దిగ్గజ సంస్థ. ఎలక్ట్రానిక్ వెహికల్స్ (ఈవీ) తయారీలో, అమ్మకాల్లో తిరుగులేని కంపెనీ. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాల్లో తన కార్లను విక్రయిస్తోంది. అయితే భారత మార్కెట్‌లోకి మాత్రం ఇప్పటిదాకా ప్రవేశించలేదు. పన్నులు, తయారీ విషయంలో కేంద్రంతో చర్చలు ఫలించక.. టెస్లా మన మార్కెట్‌లోకి రాలేకపోయింది. ఇటీవలి ప్రధాని మోదీ అమెరికా పర్యటన తర్వాత పరిస్థితులు మారిపోయాయి. ఈ నేపథ్యంలో భారత మార్కెట్లోకి వీలైనంత త్వరగా అడుగుపెట్టేందుకు టెస్లా ప్రయత్నాలు మరింత ముమ్మరం చేసింది. దేశంలో కార్ల ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు అవసరమైన పెట్టుబడి ప్రతిపాదనల కోసం భారత ప్రభుత్వంతో టెస్లా చర్చలు ప్రారంభించినట్లు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.ఏటా ఐదు లక్షల ఈవీలను ఉత్పత్తి చేసే సామర్థ్యం గల ప్లాంట్‌ను మన దేశంలో ఏర్పాటు చేయాలని టెస్లా భావిస్తున్నట్లు సమాచారం. ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి చేసిన కార్లను ఇండో-పసిఫిక్ ప్రాంతంలోని దేశాలకు భారత్ నుంచే ఎగుమతి చేయాలని ఎలాన్ మస్క్‌కు చెందిన ఈ కంపెనీ ప్రణాళికలు చేస్తోందట. ఇక భారత్‌లో ఈ విద్యుత్తు వాహనాల ప్రారంభ ధర రూ.20 లక్షలుగా ఉండనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వార్తలపై టెస్లా గానీ, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి గానీ ఎలాంటి స్పందనా రాలేదు. గత నెలలో ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఆయనతో భేటీ అయిన విషయం తెలిసిందే. తర్వాత మస్క్ మాట్లాడుతూ.. భారత్‌లో టెస్లా కార్యకలాపాలు వీలైనంత త్వరగా ప్రారంభమవుతాయని, త్వరలోనే దీనిపై ప్రకటన ఉండే అవకాశముందని తెలిపారు. ఈ భేటీ తర్వాతే భారత్ ప్రభుత్వంతో టెస్లా సంప్రదింపులు మొదలైనట్లు తెలుస్తోంది.

# రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.

## కాంగ్రెస్ పీసీసీ అధికార ప్రతినిధి: బేలయ్యా నాయక్.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. మొదటగా కాంగ్రెస్ పార్టీకి నూతనంగా ఎన్నికైన నునావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ గత మీటింగ్లో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి కరెంటు విషయంలో మాట్లాడిన మాటలకు బిఆర్ఎస్ పార్టీ ఆయన మాట్లాడిన మాటలకు అవహేళన చేస్తూ తప్పుగా భావించడం జరుగుతుందని, అలా భావించకుండా కాంగ్రెస్ పార్టీ గతంలో పాలనలో ఉన్నప్పుడు ఏ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేసిందో ఇప్పుడు అదే అభివృద్ధి కార్యక్రమాలలో బి ఆర్ఎస్ పార్టీ కూడా చేయాలని ఇప్పుడు చేయట్లేదని ఆయన మాట్లాడాడు. కాని కరెంటు విషయంలో రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందని ఆయన అనలేదని, ఉచిత కరెంటు ఇస్తూ మిగతా కరెంటు ఎక్కడికి పోతుందని ఆయన అనడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ కార్యక్రమంలో తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పీసీసీ అధికార ప్రతినిధి బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మీద వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న వైఖరి తీరును సహించేది లేదని ముందు రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రైతులకు ఉచిత కరెంటు ఇస్తున్న విషయంలో మరి, కొన్ని గంటలు ఇస్తూ మిగతా కొన్ని గంటలు కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకుంటున్నారని మరి ఇలా అడిగినందుకు రేవంత్ రెడ్డి మీద అంత అరాచకమైన మాటలు ఎంతవరకు సమంజసమని ఆయనే పత్రిక సమావేశంలో అన్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ని

రాగానే మొట్టమొదటగా ఇందిరమ్మ ఇల్లు అదే విధంగా ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలు మరియు ధరణిని పూర్తిగా నామరూపం లేకుండా తీసివేస్తామని ఆయన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కత్తి స్వామి గూడూరు మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, వెంకన్న, మండల మల్లేష్ ఎలమందల శ్రీను, గంగయ్య మరియు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక ఆలోచనలను బొంద పెడతాం : సంకేపల్లి రఘునందన్ రెడ్డి




**తిరుమలగిరి మండలం శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంట్ అందజేస్తుంటే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హోదాలో చంద్రబాబు ఆలోచనలను ఇంకా తన మనసులో పెట్టుకుని రైతుల కు ఉచిత కరెంటు అవసరం లేదని చెప్పిన రేవంత్ రెడ్డి నీ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించాలని భారత రాష్ట్ర సమితి తిరుమలగిరి మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి అన్నారు . రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రేవంత్ రెడ్డి ఉచిత కరెంటు పేదలకు అవసరం లేదు మూడు గంటలు చాలు అని మాట్లాడడం సిగ్గుచేటు అని, ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రైతులకు ఆయన బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నిస్సిగ్గుగా దొంగే దొంగ అని అన్నట్టు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని హోదాలో రేవంత్ రెడ్డి మాటలను ఖండించకపోగా కాంగ్రెస్ పార్టీ నాయకులే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దిష్టిబొమ్మ తగలబెట్టడం అనేది అవివేకమైన చర్యగా, దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని తెలిపారు. దాన్ని ఖండిస్తూ, నిరసిస్తూ ఈరోజు భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తిరుమలగిరి పాత బస్టాప్ నుండి సబ్ స్టేషన్ వరకు ర్యాలీ తీసి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పత్తేపురం సరిత, బత్తుల శ్రీనివాస్, గిలకత్తుల ప్రేమలత, కుదురుపాక శ్రీలత, నాయకులు నరోత్తం రెడ్డి, ప్రవీణ్ కందుకూరి, సందీప్ నేత, కందుకూరి బాబు, నాని శ్రీనివాస్, గిలకత్తుల రాము గౌడ్, శాగంటి రాములు, కుదురుపాక రాములు, ఎండి షకీల్, మూల వెంకటరెడ్డి, వంగాల దానయ్య, ఎర్ర గణేష్, కిషోర్ రెడ్డి, బోండ్ల జగన్, కందుకూరి శంకర్, తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

దొంతం చంద్రశేఖర్ రెడ్డి



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులులిన్యూస్ ఇండియా చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామ సభ్ స్టేషన్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఊరి తీసి దహనం చేశారు

కాంగ్రెస్,బిజెపి నాయకుల మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోవద్దని చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం తీదేడు గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రేవంత్..తెలంగాణలోని రైతులకు వ్యవసాయానికి 24 గంటల కరెంటు వద్దు ఎకరానికి గంట చొప్పున 3 గంటలు ఇస్తే సరిపోతుంది అని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని రైతులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు దూర దృష్టితో రైతులకు వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు రైతుబంధు,రైతు బీమా,ఇచ్చి వ్యవసాయాన్ని పండగల మార్చుతుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక వ్యవసాయానికి 3గంటల కరెంటు సరిపోతాది అని చెప్పిన రేవంత్ రెడ్డి గారు రైతులకు క్షమాపణ చెప్పాలని వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్,బిజెపి పార్టీలకు తగిన బుద్ధి చెప్పి ఆ పార్టీని బొంద పెట్టాలని వారికి అధికారం ఇస్తే రైతుబంధు,రైతు బీమా,24 గంటల కరెంటు,అనేక సంక్షేమ పథకాలను తీసివేస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రైతు బంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్య సాగర్ రావు, సర్పంచ్ల పోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్,రైతు విభాగం అధ్యక్షులు మర్రు రామారావు,యస్సి సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా,పి.ఏ.సి.యస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాటకొండ నరేంద్ ప్రసాద్,చందర్ నాయక్,రమావత్ మాంత్య నాయక్,ఉలుపాల పురుషోత్తం రెడ్డి,కాయితి బచ్చిరెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్,రమావత్ దాసరి తిరుపతయ్య,మర్రు శ్రీనివాసరావు, మర్రు సురెందర్ రావు,వీరమల్ల వెంకటయ్య,గంటెలఆంజనేయులు, రాశిక పాండయ్య,సివర్ల పర్వతాలు,దాసరి ముత్తయ్య,ఆంగోతు రవి,సందె నిరంజన్,సివర్ల రమేష్ యాదవ్,రెడ్డి పరమేష్, మొరుపోజు రాజు,మునగాల అశోక్,వలమోని వెంకటయ్య గంటెల మల్లయ్య,సందె మహేష్,సందె శ్రీశైలం,సందె దేవయ్య,సందె వెంకట్,పెంటమల్ల జంగయ్య,దాసరి వెంకటయ్య, డాక్టర్ మల్లయ్య, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు,పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన.

ట్రైనింగ్ కలెక్టర్ పింకేష్ కుమార్.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలకేంద్రంలోని తాశీల్దార్ కార్యాలయంలో ట్రైనింగ్ కలెక్టర్ పింకేష్ కుమార్ ఆకస్మికంగా దరఖాస్తుల పరిశీలన చేపట్టారు. ప్రజలు వారి సమస్యలను ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పింకేష్ కుమార్, తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ను దరఖాస్తుల ప్రక్రియ ముందుకు సాగాలని ప్రజావాణిలో ప్రజలు వారి సమస్యలను దరఖాస్తు పెట్టుకున్నప్పుడు వారి సమస్యలను తీర్చే బాధ్యత ఉన్నదని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ధరణిలో అతి జాగ్రత్తగా రైతులు దరఖాస్తు పెట్టుకున్న వారికి అనుగుణంగా పని చేసి పెట్టాలని ఆయన అన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె.



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రంలోని కనీస వేతనం వచ్చేవరకు సమ్మె ఆగదు. అని నూనె వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చింతపల్లి మండల ఎంపీడీవో కార్యాలయం ముందుకళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపడం జరిగింది రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారం కోసం 8వ రోజు సమ్మెలో భాగంగా ప్రభుత్వానికి నిరసన తెలుపడం జరిగింది రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు 30 వేలకు పైన ఉన్నారని చాలీచాలని వేతనాలతో వారి కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు బెదిరింపులతో ఉద్యమాలు ఆపలేరని కనీస వేతనం 26 వేల సాధన కోసం ఎన్ని పోరాటాలకైన సిద్ధమవుతావని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని పెండింగులో ఉన్నటువంటి ఐదు ,ఆరు ,నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు మాడుగుల సైదులు తుప్పరి యాదయ్య లింగమ్మ నర్సమ్మ మంజుల యాదమ్మ వెంకటమ్మ అంజయ్య కృష్ణయ్య కలమ్మ బ్రహ్మయ్య అబ్బయ్య భారతమ్మ తదిర్లు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ సిబ్బందికి ఎంసిపిఐయు మద్దతు.

ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ నూకల.ఉపేందర్.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న సందర్భంగా ఈరోజు గూడూరు మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ సిబ్బంది దీక్షా శిబిరాన్ని ఎంసిపిఐయు పార్టీ మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ నూకల ఉపేందర్ సంఘీభావం తెలిపారు. ఆయనతో సమ్మెలో గూడూరు మండల ఎంసిపిఐయు పార్టీ కార్యదర్శి కామ్రేడ్ బందెల.వీరస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీక్షను ఉద్దేశించి ఉపేందర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది కీ చాలీచాలని జీతాలతో ఎండనక ,వాననక గ్రామ అభివృద్ధి పనులలో భాగస్వాములై పనిచేస్తున్నటువంటి సిబ్బంది వర్కర్లకు కనీస వేతన చట్టం ప్రకారం 19,500 రూపాయలు ఇవ్వాలని అట్లాగే ప్రమాదవశాత్తు మరణించిన వారికి పది లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలని అట్లాగే వారి న్యాయమైన కోరికలు అమలు పరచాలని డిమాండ్ చేశారు. కొంతమంది పంచాయతీ కార్యదర్శులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇలాంటివి సరైనది కాదని తమ హక్కుల కోసం ఎవరైనా వివిధ రూపాల్లో ఆందోళనలు చేసుకోవచ్చని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముందు ముందు గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టబోయే ఆందోళనలో ఎం సి పి ఐ యు పార్టీ భాగస్వాములమవుతామని వారికి హామీ ఇవ్వడం జరిగింది.

## మళ్లీ గెలిచేది నేనే ఎమ్మెల్యే రెడ్యానాయక్



**డోర్నకల్ శుభ తెలంగాణ :**కురవి మండలంలోని బొద్దుకూర జోన్నెరోట్టే తీనే బంజారిని ఎమ్మెల్యే రెడ్యానాయక్ ను ఓడించేందుకు అక్కడక్కడ కొందరు మోపువుతున్నారని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. కురవి మండల పర్యటనలో భాగంగా గురువారం మొగిలిచర్ల గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 35 సంవత్సరాలుగా 6 పర్యాయాలు గెలిచి తిరుగులేని ఎమ్మెల్యేగా అనిపించుకున్న తనను ఓడించేందుకు కొందరు పెద్దలు ఆలోచన చేస్తున్నారన్నారు. ప్రజా నాయకుడికి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక సమావేశం వద్ద వచ్చి చిల్లర గొడవలు చేస్తున్నారన్నారు. గ్రామం అన్నప్పుడు ఒకరిద్దరూ అసమదివాదులు ఉండడం, ఎమ్మెల్యే వచ్చినప్పుడు ప్రజల సమస్యలు సహజమే అన్నారు. దీనిని హైప్ చేసి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారన్నారు. మొగిలిచర్ల గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఇక్కడున్న నాయకులకు పదవులు ఇచ్చి గౌరవించామన్నారు. గతంలో కురవి మండల అధ్యక్షుడిగా పని చేసిన నూకల వేణుగోపాల్ రెడ్డి కొన్ని కారణాలవల్ల దూరంగా ఉంటున్నారని ఆయన వస్తే కచ్చితంగా కలుపుకొని పార్టీ శ్రేయస్సు కోసం కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఎంపీపీ పద్మావతి రవి నాయక్, తెరాస మండల అధ్యక్షులు తోట లాలయ్య, జిల్లా నాయకులు పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ రామచంద్రయ్య,ఆలయ మాజీ చైర్మన్ రాము నాయక్, సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, ,ముండ్ల రమేష్, మండల యూత్ అధ్యక్షుడు రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి భరత్ బాబు, గణేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,ఎంపీటీసీలు, వార్డ్ నెంబర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరుల పాల్గొన్నారు,

## గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు తెలియజేసిన హథిరాం నాయక్



**టేకులపల్లి శుభ తెలంగాణ :**టేకులపల్లి మండల కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలియజేసిన

గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.హాతీరామ్ నాయక్ గత 8 రోజులనండి సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర అధ్యక్షులు హాతీరామ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు సమ్మె విజయవంతంగా నడుస్తుంది అని గ్రామ కార్మికులు ఈ ఉద్యోగాన్ని వాదలలేక వీరే పనులు చేయలేక రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తూ ఉద్యోగ భద్రత కలిపించటం లేదని తెలియజేసారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీరి కష్టాలను గుర్తించి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఉద్యోగసంగం నాయకులు పూల్సింగ్ నాయక్ రాంజీ నాయక్ మండల జేఏసీ చైర్మన్ మూడ్ బిచ్చు జేఏసీ కన్వీనర్ సిరికొండ నాగేశ్వర్రావు మహేష్ వీరన్న బాలు ప్రవీణ్ మండలం లోని పారిశుధ్య కార్మికులు పాలుగోన్నారు

## యాదవులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

### భారత యాదవ సమితి మండల కన్వీనర్ వల్లపు యుగేందర్ యాదవ్



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, మత్స్య శ్రీనివాస్ యాదవ్ లపై అధికార పార్టీ కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని భారత యాదవ సమితి మండల కన్వీనర్ వల్లపు యుగేందర్ యాదవ్ కోరారు. గురువారం డివిజన్ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఇటీవల కాలంలో ఖమ్మం పట్టణంలో శ్రీకృష్ణుని రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని వ్యతిరేకించినందుకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అధికార బలంతో తన అనుచరులతో ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులపై తప్పుడు కేసులు బనాయించి, నాన్ బెయిల్ పెట్టి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్రీకృష్ణుని రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని మంత్రి అజయ్ కుమార్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ...ఓడిపోతామనే భయంతో యాదవ సంఘం జిల్లా నాయకుల కుటుంబ సభ్యులను మానసికంగా వేధిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి దుశ్చర్యలను మానుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భారత యాదవ సమితి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వినయ్, ప్రభాకర్, శ్రీకాంత్, లింగన్న, మనీ, లోకేష్, భారత యాదవ సమితి మండల నాయకులు మరియు యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం మీ డిమాండ్లను నెరవేరుస్తాం
- మాజి ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.... మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి కార్మికులు గత 9 రోజులుగా నిర్వహిస్తున్న కార్మికుల సమ్మెకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం మండల పర్యటనలో భాగంగా సమ్మె శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మీ డిమాండ్లను మేము పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అభయం ఇచ్చారు. రాబే యే ఎన్నికలలో కెసిఆర్ ప్రభుత్వాన్ని భూమిలో రెండు కండాల లోతు తీసి అందులో వేయాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టి అధికారంలోనికి వచ్చిన తరువాత న్యాయ మైన డిమాండ్ల చేస్తామని హామి ఇచ్చి వారికి ఆర్థిక సహాయం అందించారు...... అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తగిర అమృతరెడ్డి అకాల మరణం చెందాగా వారి దిన దిశ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు . కుటుంబ సభ్యులను ఓదార్చారు . అనంతరం ఈ మద్య కాలంలో పొంగులేటి ఖమ్మం సభకు వెలుతూ ప్రమాదానికి గురి అయిన సమ్మెట చంద్రయ్యను, కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సమాయం అందచేశారు. గందం పల్లి పంచాయితి పరిదిలో కనుచూపు కోల్పోయిన బాలిక కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు . ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జెడ్పి చైర్మన్ కోరం కనకయ్య, రామసమాయం నరేష్ రెడ్డి, లక్కినేని సురేందర్ , ఇలలందు నియోజక వర్గ నాయకులు దళ్ సింగ్, చీమల వెంటకటేశ్వర్లు, రామచందర్ నాయక్ , రామిరెడ్డి గోపాల్ రెడ్డి , మండల నాయకులు శ్రీనివాసరెడ్డి, వెంటకటేశ్వర్లు, నాగేశ్వరరావు, శ్రీను, భద్రయ్య , ముసలయ్య, బుచ్చిరెడ్డి, సత్తిరెడ్డి, సీతారాంరెడ్డి, మాజి ఎంపిపి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.






# అమర కళాకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- చనిపోయిన కళాకారులకు పది లక్షల ఎక్సగ్రేషియా ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి దరువు అంజన్న ఓయూ జాక్ చైర్మెన్,




**జనగామ జిల్లా: శుభ తెలంగాణ :**మలిదశ తెలంగాణ ఉద్యమంలో అవిశ్రాంతంగా కాళ్లకు గజ్జగట్టి గ్రామ గ్రామం తిరిగి తమ పాటల ద్వారా ప్రజలను మేల్కొల్పిన కళాకారులను, ఉద్యమం లో అసువులుబాసిన అమర కళాకారుల కుటుంబాలను ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా మరియు ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని ఓయూ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, జనగామలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో జరిగిన అమర కళాకారులకు పాటలు నివాళి అనే సభ నిర్వహించారు.

కవి రచయిత అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి మాట్లాడుతూ తెలంగాణలో కళాకారులు ఎండనకా వాననకా రాత్రినిక పగలనకా తమ స్వార్ధాన్ని సైతం చూసుకోకుండా తమ కుటుంబాలను సైతం చూసుకోకుండా తెలంగాణ ఉద్యమానికి అంకితమయ్యారని కొనియాడారు అందుకే ప్రభుత్వం అమర కళాకారుల కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని ఆయన అన్నారు, మరో అతిథి ఏపూరి సోమన్న మాట్లాడుతూ కళాకారులు ఎవరి వద్ద అడుక్కుతినాల్సిన అవసరం లేదని చెప్పి తమ కలను యూట్యూబ్ ద్వారా బయటపెట్టి సంపాదించుకునే అవకాశం ఇప్పుడు మన దగ్గర ఉంది కాబట్టి దాన్ని సద్విని చేసుకోవాలని చెప్పి ఈతోపదేశం చేశారు. ప్రజా ఉద్యమ గాయని స్వర్ణ మాట్లాడుతూ కళాకారులందరూ ఏకతాటిపై నడిచి తమ యొక్క సమస్యలను తీర్చుకోవాలని అన్నారు. సభా కార్యక్రమాలు కంటే ముందు జనగామలోని నెహ్రూ పార్కు నుండి ర్యాలీ మొదలై సభ ప్రాంగణం వరకు ఘనంగా కొనసాగింది మధ్యలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది దారి పొడుగునా అమరకళాకారుల యొక్క స్మరణ పాటలతో జనగామ శోకసంద్రములో మునిగిపోయింది. కార్యక్రమ నిర్వాహకులు

సభాధ్యక్షులు ఎస్కే రాజు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలలో నిర్వహిస్తామని అన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి సంజీవ్ తన పాటలతో సభికుల్ని శోకసంద్రంలో ముంచారు.

ఈ కార్యక్రమంలో కల్నల్ బిక్షపతి జనగామ రచయితల సంఘం కృష్ణ సోమేశ్వర చారి మరియు కవి గాయకులు మురళి మధు ,గర్జన, దమ్మన్నపేట రాజు, పరశురాములు, జర్నలిస్టు సాయి, సోమనరసింహ చారి,రెలారే విజయ్, కంటే సాయన్న తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం కోలాటం డోలు వాయిద్యాలతో శారదాకాండ్ల ఆటపాటలతో ఆధ్యాంతం కొనసాగింది.

# కులం నుంచి బహిష్కరించామని మమ్ములను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

- బాధితులు చల్లగొల్ల రమేష్ శ్యామల.




**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** కులం నుంచి బహిష్కరించామని మమ్ములను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు చల్లగొల్ల రమేష్ శ్యామల అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం ఫతేపురం గ్రామంలో మమ్ములను కులం లోకి రానివ్వడం లేదని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా రమేష్ శ్యామల మాట్లాడుతూ గత ఐదు నెలల క్రితం నుండి నన్ను కులం నుంచి వెలివేశారని నన్ను నా కుల బంధువులు జరుపుకుంటున్న వివాహ వేడుకలకు పిలవకుండా పిలిచిన చోట నన్ను భోజనం చేస్తున్నప్పుడు అతని వస్తే మేము రామని భోజనం మధ్య నుండి లేపిన సంఘటనలు కూడా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రెండు నెలల క్రితం నా కూతురు నామకరణ దినోత్సవం రోజు న కుల బంధువులందరికీ నామకరణ దినోత్సవానికి రావాలని అందరిని ఆహ్వానించామని ఆహ్వానించగా వస్తామని ఉదయం తెలిపిన వారు మళ్లీ మధ్యాహ్నం వెళ్లి మరోసారి పిలుస్తున్నప్పుడు మిమ్ములను కులంలో నుండి తీసివేశారట మీ ఇంటికి వస్తే మాకు పదివేల రూపాయల చరిమానా వేధిస్తారట మేము రావడంలేదని వారు మాకు నిర్మహమాటంగా మా కుల బాంధవులు తెలిపారని అన్నారు. ఈ విషయంపై రెండు మూడు నెలల క్రితం నుండి మానసికంగా అనేక ఇబ్బందులు పడుతున్నామని మా కుల పెద్దల నుండి రక్షించాలని పత్రికాముఖంగా కోరుకుంటున్నామని అన్నారు. బుధవారం రోజు స్థానిక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో కూడా మమ్ములను వెలివేసారని చెబుతున్న కుల పెద్దలు దేశబోయిన కొమురయ్య, పనికిరా లింగన్నలపై మమ్ములను కుల బహిష్కరణ చేశారని పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయంపై మాకు న్యాయం చేయాలని పోలీసులను కోరుకున్నామని అన్నారు.

**విచారణ జరిపి నేరం రుజువైతే చర్యలు తీసుకుంటాం... ఎస్ఐ.**

ఈ విషయంపై ఎస్సై సతీష్ ను వివరణ కోరగా ఇరు వర్గాల వాదనలు తెలుసుకొని విచారణ జరిపి అది నిజమని రుజువైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సతీష్ తెలిపారు.

# వైసీపీ నుండి టిడిపి లోకి భారీగా చేరికలు

**శుభ తెలంగాణ :**హనుమంతునిపాడు మండలంలోని దొడ్డి చింతల గ్రామంలో వైసీపీ సర్పంచి బ్రహ్మ రెడ్డి ఆధ్వర్యంలో 250కుటుంబాలు వైసీపీ నుండి టిడిపి లో కనిగిరి టిడిపి ఇంఛార్జి ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పార్టీ కండవ తో టిడిపి లో చేరారు. ఈ సందర్భంగా బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలన అంతా కరెంట్ చార్జీలు,పెట్రోల్,మద్యపానం కనీస అవసరాలు రేట్లు పెరిగాయి.వైసీపీ పాలన పై విరక్తి కలగడంతో టిడిపి లో చేరారు

# ఓటమి భయంతో రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తున్న బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పడం కాయం.

కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెవిటి సదాకర్ యాదవ్.



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** తానా సభలలో పిసిసి రాష్ట్ర అధ్యక్షులు మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను ఓటమి భయంతోనే వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) కి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పడం తథ్యం అని తొర్రూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెవిటి సుధాకర్ యాదవ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ లు అన్నారు. బుధవారం తొర్రూరు మండలం హరిపిరాల విద్యుత్ సబ్స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తానాసభలలో రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాలకు నీళ్లు పారడానికి సరిపోను విద్యుత్ అందించడం లేదని అన్న మాటలను వక్రీకరించి మాట్లాడడం భారత రాష్ట్ర సమితి నాయకుల చేతగానితనానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణలో 24 గంటల కరెంటు ఇస్తున్నానని మాయ మాటలతో రెండు సార్లు అధికారంలోకి వచ్చి రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు. ప్రజాకర్షణ పథకాలను ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని... తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. తెలంగాణ వచ్చిన తర్వాత దళితులకు మూడెకరాల భూమి అర్హులైన వారందరికీ ఉద్యోగాలు ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేస్తానని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి నేటికీ ఏ ఒక్క హామీనీ నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని అన్నారు. ఇకనైనా భారత రాష్ట్ర సమితి నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని.. గ్రామాలలోకి భారత రాష్ట్ర సమితి నాయకులు వస్తే ప్రజలే తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేది పోయి కాంగ్రెస్ పార్టీ పైన బురదజల్లే ప్రయత్నం తప్ప తెలంగాణను అభివృద్ధి చేసిన దాఖలాలే లేవని విమర్శించారు. ఇకనైనా భారత రాష్ట్ర సమితి పార్టీ అంతా మార్చుకోకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే కేసీఆర్ ప్రభుత్వానికి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావుల కిషన్ రెడ్డి, బొలగాని శీను, మేకల రామ్మూర్తి, మిడత అశోక్, ఎస్కే పాషా, గొడుగు లక్ష్మణ్, తోట లింగయ్య, గద్దల పరుశురాం, దంతాలపల్లి రవి, ఎడుమ మురళి తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ అమ్మవారికి నైవేద్యం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఘనంగా బోనాల




**శుభ తెలంగాణ :** మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కుసంగి గ్రామంలో గత మూడు రోజులుగా ఎల్లమ్మ గుడికి ముదిరాజులు నల్ల పోచమ్మ గుడికి రజక సంఘం వారు అమ్మవార్లకు ఘనంగా నైవేద్యం సమర్పించి బోనాలు ఊరేగించారు ఈరోజు గురువారం నాడు స్థానిక ఎస్సీ కాలనీలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శ్రీ పోచమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు కార్యక్రమం నిర్వహించారు శివ సత్తుల పునకాలు, డప్పు చప్పుళ్లతో అంగరంగవైభవంగా అమ్మవారికి పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,ప్రజలంత సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,ఎంపీటీసీ సభ్యులు లచమ్మ అంజయ్య,వార్డు సభ్యులు భూషణం, పుష్పమ్మ మొగులయ్య, గ్రామ యువకులు పోతురాజు మల్లేశం వీరముల్లా అశోక్ మొగులయ్య పోతురాజు కృష్ణ ప్రసాద్ పోతరాజు సురేష్ బేగరి మైపాల్ ఇస్తారు శంకర్ మాల యాదగిరి సుదర్శన్ మాల హరి కృష్ణ బుడ్డోల్ల పాపయ్య ఇస్తారు అరుణ్ కుమార్ మాల భాను ప్రసాద్ మాల శ్రీకాంత్ మరియు బుడ్డ పల్లి పెంటేయ్యా బుడ్డ పల్లి నాగరాజ్ బుడ్డ పల్లి నిఖిల్ రవికుమార్ యువ నాయకులు వెంకట్ గౌడ్,శ్రీకాంత్,సిద్ధు,పెద్దలు బాలుసాయిని పోచయ్య, నాగయ్య,గంగయ్య,భిక్షపతి,ఆంజనేయులు,శ్రీనివాస్, సాయిలు,పెంటయ్య,పీరని మల్లయ్య,పోచయ్య,మల్లేశం,పెంటయ్య,బలరాజ్,నాగరాజు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# కుసంగి ఎస్సీ కాలనీలో బోనాల ఊరేగింపు




**శుభ తెలంగాణ :**టేక్మాల్ ప్రతినిధి జైపాల్ మెదక్ జిల్లా మండల పరిధిలోని కుసంగి గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని శ్రీ పోచమ్మ యువతకు ఘనంగా బోనాలు కార్యక్రమం నిర్వహించారు. శివ సత్తుల పునకాలు, డప్పు చప్పుళ్లతో అంగరంగవైభవంగా అమ్మవారికి పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,ప్రజలంత సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుడ్డల భూషణం ఈరముల్లా కిష్టయ్య పోతురాజు నరేందర్ మాల మల్లయ్య మాల సంగయ్య మాల చిన్న గుండెల్లో పోచయ్య గుడ్డల గంగయ్య పోతురాజు మాణిక్యం పోతురాజు మల్లేశం ఈరముల్లా అశోక్ బేగరి మొగులయ్య పోతురాజు కృష్ణ ప్రసాద్ పోతురాజు సురేష్ ఇస్తారీ శంకర్ మాల యాదగిరి బెగరి సుదర్శన్ మాల హరికిషన్ బుడ్డోళ్ల పాపయ్య ఇస్తారు అరుణ్ కుమార్ మాల భాను ప్రసాద్ మాల శ్రీకాంత్ నిఖిల్ రవి మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల కొరకు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించిన జనసేన కార్యకర్తలు.



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** పాలకుర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వెల్తూరి నగేష్ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ పరిధిలో వరంగల్ టూ ఖమ్మం నేషనల్ హైవేకు రెండు వైపులా ప్రమాదకరమైన కాలువ ద్వారా ప్రజలు ప్రమాదానికి గురవుతున్నారని, 12వ వార్డులోని రోడ్డు మరియు సైడ్ కాలువలు లేక ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యలు, మోనో కార్పస్ చెట్ల ద్వారా ప్రజల ఆరోగ్యానికి ఏర్పడే ఇబ్బందుల గురించి, కులాయి నీళ్లు సమయానికి రాక ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు పల్లెర్ల రమేష్, మండల అధ్యక్షులు కొండ్లె ఉమేష్, ఉపాధ్యక్షులు జలకం శివ కుమార్, గాడి పెల్లి సంతోష్, డివిజన్ జనరల్ సెక్రెటరీ చింతల మధు, మండల ఉపాధ్యక్షులు గట్ల సతీష్, మండల జనరల్ సెక్రెటరీ జక్కుల శంకర్ తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com